Regd. No. H.NL. 18
విడిప్రతి 60 పైసలు
14-8-1981 శుక్రవారం

రామా స్టీల్ ట్రేడర్స్
[హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు]
[illegible] వద్ద - నెల్లూరు-3.
ఫోన్: 2017, 2166.. రెసి. 1214
మావద్ద బార్‌స్టీల్, రౌండ్లు, యాంగిల్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హోల్‌సేలుగా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 33

వివాహములకు
స్పెషల్ వెరైటీస్
విమల్ మిల్లునుండి వచ్చియున్నవి
VIMAL
A RELIANCE PRODUCT
విమల్ సిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు

వందిమాగధులవలయంలో అంజయ్య!

మంత్రిత్వాల కొత్తశాఖల కోసం అంజయ్యచుట్టూ ప్రదక్షిణలు!

*

శేషావతారం మరణానికి కారకులెవరు?

ఈ వారంలో మంత్రుల శాఖలు, వచ్చే వారంలో ఇద్దరు లేక ముగ్గురు మంత్రులు మారతారని కొన్నిమూలాలుగా ముఖ్య

హైదరాబాదు లేఖ

మంత్రి చెబుతూ వచ్చారు; ఎప్పటికప్పుడు వాయిదావేస్తూ, అందరినీ తనచుట్టూ తిప్పుకుంటున్నారు. మొదట్లో ఢిల్లీ అంతగా వెళ్ళని ముఖ్యమంత్రి నేనే. అని అంజయ్య ప్రకటించినా, యిప్పుడు ప్రతిదానికి రాజధానికి వెళుతున్నారు. మంత్రిని తీసెయ్యాలన్నా, శాఖలు మార్చాలన్నా ఢిల్లీ అనుమతి తీసుకోవలసిన దుర్గతి పట్టింది, నామినేటెడ్ ముఖ్యమంత్రుల గతి యింతే.

మంత్రుల శాఖల విషయమై అంజయ్య చుట్టూ జరిగే ప్రదక్షిణలు చూస్తే ఇంకొక పనిలేదా వీరికి అనిపిస్తుంది. ఏమైనాసరే ఈవారంలో కొన్నిశాఖలు మార్చేస్తానని అంజయ్య బెదిరిస్తున్నారు. కొందరు తమకు వచ్చే శాఖలేవో బాహాటంగా చెప్పేస్తున్నారు. దీనివలన ఆయాశాఖలలోని అధికారులు మంత్రులను బొత్తిగా గౌరవించడంలేదు. ముఖ్యమంత్రి కేవలం తన వందిమాగధుల, కొందరు అధికారుల చేతుల్లో కీలుబొమ్మ అయ్యారు అన్నట్లు అప్పుడప్పుడు వచ్చిపోతుండే స్వామీజీలను వదులు చురుకుగా అయిపోతున్నాయి. ముఖ్యమంత్రి ఎవరైనాసరే (వెంగళరావు మినహా) యిటువంటి స్వాములవారి చెంత జోహారం అనటం ప్రజల ఖర్మ అనుకోవాల్సిందే.

° ° °

కడపజిల్లాకు రాజశేఖరరెడ్డి ఒక్కడే మంత్రి. జిల్లాపరిషత్ అధ్యక్షపదవి ఆయనవర్గానికే దక్కింది. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా ఆయన సన్నిహితవర్గంగా భావించబడిన ప్రభావతమ్మ (ఎం. ఎల్. ఏ) యిప్పుడు రాజశేఖరరెడ్డికి ప్రత్యర్థిగా



అంజయ్యకు సన్నిహితవర్గంలో వున్నది.

— కొరవ 7 వ పేజీలో



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

నవనాగరిక యుగంలో నిత్యజీవితం సుఖమయం చేసుకోవడానికి ఎన్నో గృహోపకరణములు

నాజూకైన, మన్నికైన, అన్నిరకముల గృహోపకరణములకు నిలయం

M/s ప్రకాష్ ఎలక్ట్రానిక్స్
మురళీకృష్ణ భవన్ సమీపమున
నెల్లూరు-524 003 ఫోన్: 592

ఆథరైజ్‌డ్ డీలర్లు : భారత్ టి. వి., కోనార్క్ టి. వి., అల్ మోనార్డుఫ్యాన్లు, రాకోల్డువారి వివిధ గృహోపకరణములు, బాట్లి బాయివారి స్పియర్ హాట్‌వాటర్ హీటర్లు, వెల్లికా వెట్ గ్రైండర్లు, మౌలిమెక్స్ మిక్సర్లు బుల్లెట్ ప్రెషర్ కుక్కర్లు. మరియు త్వరలో డయొనారా టి. వి.

గమనిక:- మావద్ద అన్నిరకముల బల్బులు, ట్యూబ్‌లైట్లు, ట్యూబ్‌లైట్ ఫిట్టింగులు తదితర ఎలక్ట్రికల్ సామానులు లభించును.

PRESTIGE TECHNICAL INSTITUTE (ITI)

(Affiliated to MGM Education Trust)

Ranganayakulapet – Nellore (AP)

Applications are invited for admission for the following trades:

1. CIVIL DRAUGHTSMAN : SSC Pass with composite Mathamatics
2. FITTER : SSC Pass or Failed
3. DIESEL MECHANIC : SSC Pass or Failed

For further information please contact Haji Md Hyder, M/s Langar Cigars, Ranganayakulapet, Nellore. Application forms will be available on payment of Rs. 5/-.

M. M. KHAN B. B. (Mech)
Principal & Correspondent

ఇండ్లప్లాట్లు అమ్మబడును

దినదిన ప్రవర్ధమానమవుచున్న లలితానగర్ లే ఔట్ అంబాపురం నెల్లూరు 4 లో మునిసిపల్ లిమిట్స్‌కు అతి సమీపంలో 3వ అంకము లను ఇండ్లప్లాట్లుగా చేయబడి అమ్మకమునకు ఉన్నవి. ఎత్తయిన ప్రదేశములో మంచి గాలి, నీటివసతి లోతాయిన్ని సౌకర్యములు గలవు. కాలనీ దగ్గర సినిమాహాలు, దేవాలయం, మార్కెట్లు, స్కూల్లు వగైరా అన్ని వసతులూ ఏర్పరచబడినవి. కాలనీ నలువైపులా పెద్ద కాలువలు నిర్మించబడినవి

యశోధరా ఎంటర్ ప్రైజెస్

అన్ని వివరములకు సంప్రదించండి.

పి. సుందరరామయ్య
బిల్డింగ్ సర్వేయర్
16/2951 జవహర్ లాల్ రోడ్డు నెల్లూరు - 524003

శ్రీ సిద్దేశ్వరస్వామి వేణుగోపాలస్వామి దేవస్థానం
కృష్ణాపట్నం, నెల్లూరు తాలూకా నెల్లూరు జిల్లా.

వేలం ప్రకటన

1. కృష్ణాపట్నం శ్రీ సిద్దేశ్వరస్వామి వేణుగోపాలస్వామి దేవస్థానముల వారి యీ క్రింది షెడ్యూలు దాఖలా మాగాణి భూములు హైదరాబాదు శ్రీ ఎండోమెంటు కమీషనరువారి D. Dis No. M/M. A. 115/80 తేది 3.6.80 గల ఆర్డరు ప్రకారము శ్రీ నెల్లూరు ఎండోమెంట్సు అసిస్టెంటు కమీషనరుగారి ఆధ్వర్యమున తేది 30-8-81 మధ్యాహ్నము 3 గంటలకు కృష్ణాపట్నం గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ మంటపమువద్ద పబ్లిక్ వేలం వేయబడును. వేలంపాట షరతులకు మేనేజింగ్ ట్రస్టుగారితో సంప్రదించవచ్చును.

షెడ్యూలు-కృష్ణాపట్నం, నెల్లూరు తాలూకా నెల్లూరు జిల్లా

సర్వే నెం.	విస్తీర్ణం	
603	2 : 33	
604	2 : 56	మాగాణి రామస్వామి మాన్యం
	4 : 89	

2. యీ క్రింద కనుపరచిన సర్వే నంబర్ల విస్తీర్ణములోని తాటిచెట్లు వేలం

సర్వే నెంబరు	
128-To 168-	391 : 61
173 A	10 : 96
216	0 : 55
235 o 243	42 : 90
	446 : 01

పైన కనుపరచిన సర్వే నెంబరుగల విస్తీర్ణంలోని తాటిచెట్లను వేలం వేయబడును. పై తాటిచెట్ల వేలం పబ్లిక్ షరతులు మేనేజింగ్ ట్రస్టుగారితో సంప్రదించవచ్చును.

యేకొల్లు రామభద్రయ్య
మేనేజింగ్ ధర్మకర్త
కార్యనిర్వాహణాధికారి

అవకాశవాద రాజకీయాలు జనాన్ని విసిగించేశాయి!

జగ్‌జీవన్‌రామ్ యత్నం వలించింది. మున్ముందు, ఇంకా వలించబోతుంది. అసలు, ఇక పార్టీ ఫిరాయింపు నుద్దంశించే కానవం అక్కరలేదు. అయారామ్-గయారామ్‌లను ఎగతాళిచేసిన చవాన్ అక్కడే చేరినాడు. బాబూజీ ఇద్దరు పరేంది ఫిరాయించేవారూ గౌరవనీయులు, వారిని ఆహ్వానించేవారూ అంతకంటే ఆదరణీయులు. ఫిరాయింపు- పార్టీల బ్రతుకు మురికిపడిపున్నవి.

అవకాశవాదంపై ఆధారపడి జీవించే ఈ స్వంద్వాగా దేశానికి ఎంతటి ఉపకారం జరుగుతుందో మున్ముందు మన అనుభవంలో తెలుస్తుంది.

దేశంలో జనంమాత్రం అన్నివిధాలా విసుగెత్తిపున్నారు. వీలు కలిగినవారు అందుబాటులోవున్న స్థానాలకై ఎగబడి తమ పదవులను సార్థకం చేసుకుంటున్నారు.

ఈ స్థితిలో దేశభవితవ్యాన్ని గూర్చి గంభీరంగా యోచించవలసిన అవసరం వున్నదని చాపుకులుకొందరు అంటున్నారు.

అణ్వస్త్రాలుకాదు- అన్నవస్త్రాలు కావాలి!

ఆ కాపుకం అభిప్రాయానికి ప్రేరణదారి త్రిశంగా మన ఈనాటి స్థావర ప్రాముఖ్యం కావచ్చును.

మనం- పాక్‌వారు- బంగ్లాదేశీయులు- అందరం ఈ ఉపఖండాన్ని సెక్యులర్-వాదీను- సోషలిస్టు పంథాలో నడిపించి, లోకంలోని ఇతరమైన శక్తులను ఎదిరించుకుని, సమసమాజ ధోరణికి అనువైన ప్రాపంచిక వేదికను నిర్మాణం చేసుకోవలసివున్నది. ఇది ఆదర్శంకాదు, అవసరమైపోయినది

తీరా: లెంపచేస్తే పాక్- భారతాలు కలిసి చేయడం, వద్దనుకుంటే ఉభయులం విరమించుకోవడం కర్తవ్యం. అవల అణ్వస్త్రాలు కలిగిన పెద్దశక్తుల వారికి మనం చేయలోయేది ఏమీలేదు. కాని, మనకంటే చిన్నరాజ్యాలు అణ్వస్త్రాలను కలిగివుండి, సౌభాగ్యతో తులతూగుతూవుంటే మనం చేతులుముడుచుకొని చూస్తూండడం ఎట్లా? ఈ ఆవేదన భరించలేక, అన్ని దేశాలు అంతో యింతో అణ్వశక్తిని సమకూర్చుకుంటున్నవి

అణ్వశక్తికి ప్రాముఖ్యం పోవలెనంటే, ఇప్పటి ప్రపంచవు జీవనమార్గంలో మార్పు రావలసివున్నది

అమెరికాలో, ఇండియాలో, రష్యాలో, ఇంగ్లాండులో, టాంగన్నికాలో, చైనాలో, ఆస్ట్రేలియాలో-అభివృద్ధికలిగిన - కలిగలేని దేశాలన్నింటిలోవున్న వర్తమానికి అన్నవస్త్రాలు, ఆశ్రయం అందుబాటులో వుండవలెను మిగిలిన సౌకర్యాలను అందరు పొందడానికి కావలసిన మార్గాన్ని వర్ధమానదేశాలన్నీ కలిసి వెతకవలెను ఐక్యరాజ్యసమితి మౌనంగా వుండరాదు తగాదాల తీర్పరిగామాత్రమే వుండరాదు,

చుండి జగన్నాథం

చైనాతో సఖ్యం కావాలి- అవసరపడి దిద్దుకోవాలి!

వెతికితే, ఎక్కడైనా వెంటనే కన్పిస్తుంది ఆ సౌభాగ్య మార్గం. కనుక్కుంది గుర్తించడం కావడానికి కష్టపడుతుంది. నిత్యం మనసులోనే దాన్నిగూర్చి వ్రాసుకొని చదువుకొంటున్నాము. ఆ మార్గం ఎక్కడ అమలవుతున్నదో ఆ దేశంతో సఖ్యంకోసం మాత్రంగా రెండువైపులనుంచి యత్నం జరుగుతున్నది. ఐతే, ఆదేశాన్ని సౌభాగ్యరంగాన మనం మించిపోలేము, ఆదేశంతో సఖ్యం మనకు విలకరగావుండడం కష్టం.

— కొరవ-10వ పేజీలో

Commencing from 16-8-81

WITH EFFICIENT LECTURERS

Classes: VIIth, S.S.C, Matric, Inter
Entrance: B. A., B. Com. Andhra University
Regular: B. A., B. Com.

Join Immediately
Have Good Coaching
Be Sure of your Get Through

REDDY TUTORIALS

NEAR V. R COLLEGE
CHAKALI VEEDHI — NELLORE-1

ESTD: 1974

మీ ఉజ్వల భవిష్యత్తుకు రావలెను!!

యూనివర్సల్ కాలేజి

రాయాజీవీధి - నెల్లూరు

B.A., B.Sc., B.Com., Inter., S.S.C & Matric. తరగతులకు శిక్షణనివ్వబడును.

M. AROGYAM., M.A.
ప్రిన్సిపాల్.

మీ మోటారు వాహనములకు

లూకాస్ బ్యాటరీలు

ఎల్లప్పుడు వాడండి

— సేల్సు & సర్వీస్ —

సాయినాథ్ & కంపెని
నెల్లూరు.

స్థాపితం : 1939 ఫోన్ : 78



గ్రహణం విడిచింది!

పురపాలక సంఘాలకు గ్రహణం విడిచింది. హెచ్చుతక్కువ పదకొండు సంవత్సరాలుగా అధికారుల ఏలుబడి కిందవున్న పురపాలక సంఘాలకు ఇన్నాళ్ళకు ఆ 'చెర' వదిలింది. నూరేళ్ళనాడు ఏలక్షణంతో ఆయా చోట్ల స్థానిక స్వపరిపాలనావ్యవస్థ రూపొందిందో, అది ఈ పదకొండేళ్ల కనుమరుగైపోయింది; స్వపరిపాలనవున్నది నామమాత్రంగానే మిగిలిపోయింది. తిరిగి ఇన్నాళ్ళకు పురపాలక సంఘాల పరిపాలన ప్రజాప్రతినిధుల చేతుల్లోకి వస్తోంది.

ఈ పదకొండేళ్లలో మునిసిపాలిటీలలో ఏమి జరిగినా, ఏమి జరుగకపోయినా దిక్కు-మొక్కు లేకపోయింది. అధికారులది ఇష్టారాజ్యంగా సాగింది. పురపాలక సంఘాల తీరుతెన్నులు వీటి నియామకాల ద్వారా అస్తవ్యస్తమయ్యాయి. పౌరులకు కనీస సదుపాయాలుగాని, పట్టణ శుభ్రత, పరిశుభ్రతగాని, అధికారులు పట్టించుకున్నారు కాదు. అందర్నీ ఒకేగాటన కట్టేయ్యగూడదుగాని, ఎక్కువమంది అధికారులదృష్టి తమ పరిపాలనాలం మీద కన్న, ప్రజాసౌకర్యాలమీద లేదన్నది వాస్తవం.

ఈ పరిస్థితులలో తిరిగి పురపాలక సంఘాల పౌరప్రతినిధుల చేతుల్లోకి రావడం సంతోషించదగింది. ఐతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పడుతున్న ఈ పురపాలక సంఘాలమీద వున్న పెద్ద బాధ్యతను ప్రజా ప్రతినిధులు గుర్తించగల్గాలి. ప్రతి కౌన్సిలరూ తనమీద పౌరులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచెయ్యకుండా, తన కర్తవ్యాన్ని నెరవేర్చగల్గాలి. అప్పుడే మునిసిపాలిటీ నిజమైన 'పురపాలక సంఘం' అవుతుంది.

నెల్లూరు జిల్లాలోని నెల్లూరు, గూడూరు, కావలి మునిసిపాలిటీల పరిస్థితినే ఉదహరిస్తాము. ఇటీవలి కాలంలో నెల్లూరు జనాభాయేకాక, విస్తీర్ణంకూడా విపరీతంగా పెరిగిపోయింది. కొత్త కాలనీలేకాదు, పాత పట్టణప్రాంతంకూడా జనసంఖ్య హెచ్చింది. ఐతే ఈ పెరుగుదలతో పాటు పౌరసౌకర్యాలు పెరిగాయా అంటే సమాధానం సంతృప్తికరంగా వుండదు. కొన్ని మినీ మిల్లులుగాల్లే విద్యుద్దీపాలు పెరిగిండడం, కొద్దీ మునుపటికంటే కాస్త మెరుగుకావడం కాదు కొలబద్ద. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎంతోకొంత కనీస సౌకర్యాలను కల్పించగల్గారన్నది ప్రధానం. నెల్లూరు పౌర జీవితం నిత్యం వసున్నల పాలవుతున్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తూంది. పట్టణంలో మంచినీటి సరఫరా అంతంత మాత్రంగానే వుంది. ముఖ్యంగా ఎండాకాలంలో కొత్తకాలనీలేకాక, పాతపట్టణంకూడా మంచినీటికి కటకటలాడుతుంది. పరిశుభ్రత సరేసరి. ఏవీధిచూసినా ఒక మురికి కూపంగా వుంది. దోమలబాధ చెప్పనలవికాదు. గుడిసెల్లో కొట్టుమిట్టాడుతున్న కాలవగట్లమీద నివసించే నిరుపేదల బతుకులు దుర్భరంగా వున్నాయి. వాళ్ళకు పౌరసౌకర్యాలన్నవే అనుభవానికి రావటంలేదు. పట్టణంలో పాఠశాలల పరిస్థితికూడా అధ్వాన్నంగా వుంది. విద్యార్థులసంఖ్య ఎక్కువ, విద్యాసౌకర్యాలు తక్కువ. మునిసిపల్ పాఠశాలలో చదువు, చదువే కాదన్న అభిప్రాయం ప్రజలలో స్థిరపడి పోయిందంటే, ఇక ఆ పాఠశాలల పరిస్థితి ఎంత అధోగతిలో వున్నాయో ఊహించుకోవచ్చు. పౌరుల ఆరోగ్యంగూర్చిగానీ, పట్టణ పరిశుభ్రతవల్ల గానీ మునిసిపల్ అధికారులు తగిన శ్రద్ధ వహించడంలేదు.

ఇంతకంటే అధ్వాన్నంగా వుంది గూడూరు, కావలి పట్టణాల పరిస్థితి. గూడూరులో ప్రతి వీధి ఒక మురికి గుంటే. దోమల విహారం, పందుల పొర్లాడడంతో పట్టణమంతా దుర్గంధభూయిష్టంగా అనాకారిగ్గా తయారైంది. నాలుగు చినుకులు రాలితే వీధులన్నీ జలమయమైపోతున్నాయి. అన్నింటికి దోమలు తోడు. ఇది నైష్కర్మ్యమే. కావలి కూడా పరిశుభ్రతలో గూడూరుకేమాత్రం తీసిపోవడంలేదు. కొద్ద ప్రక్కన వైకుంఠ మాదిరి ప్రవహించే మురికి కాలవలతో, వాటిమీద దోమలు, పందులతో, గుంటలు గతుకుల రోడ్లతో, చెత్తాచెదారంతో, పట్టణమంతా అపరిశుభ్రతకు నిలయంగా వుంది. కొత్తగా ఏర్పడిన కాలనీలలో వీధి దీపాలేకాదు, అన్ని సౌకర్యాలూ అంతంత మాత్రంగానే వున్నాయి.

ఈ మునిసిపాలిటీల ఆధ్వర్యంలో వున్న మార్కెట్లు రోగ విక్రయ కేంద్రాలు; పాయిఖానాలు పరమ దుర్గంధ స్థావరాలు. ఈ దుర్భర పరిస్థితులను గూర్చి 'జమీన్ రైతు' పదేపదే విమర్శిస్తూంది. మునిసిపాలిటీల దుష్పరిపాలనను తరచు దయ్యబడుతుంది. ఐనా మన పాలకులలో చలనంరాదు, మన మునిసిపల్ ప్రభువుల చర్మం చాలా దళసరి. అందువల్ల ఇటువంటి విమర్శలకు స్పందించదు.

ఇప్పుడు పురపాలక సంఘాల పరిపాలన ప్రజాప్రతినిధుల వశమైందిగనుక, ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి, పట్టణాలను కొంతవరకైనా మెరుగుపరచడానికి వారు కృతనిశ్చయంతో కృషిచెయ్యాలి. మునిసిపల్ కౌన్సిలర్ పదవి చాలా చిన్నదే కావచ్చు, కాని ఆచిన్న పరిధిలో కూడా సార్థకత సాధించవచ్చు; పదిమందికి ఉపకరించవచ్చు. ప్రతికౌన్సిలరూ తన వార్డును బాగుపరచుకోవడానికి శక్తి వంచనలేకుండా కృషిచేస్తే, మన పట్టణాలు కొంతైనా బాగుపడ్తాయి. ముఖ్యంగా పేదవారలు నివసిస్తున్న ప్రాంతాలకు కనీస సౌకర్యాలు ఏర్పరచడంలో మన మునిసిపాలిటీలు ఎక్కువ శ్రద్ధవహించాలి.

అధికారుల పాలననుండి విడివడుతున్న మునిసిపాలిటీ పౌరప్రతినిధుల పెత్తనంలో నిజమైన పురపాలక సంఘాలుగా రూపొందగలవని, వాటి వల్ల పౌరులకు మేలు జరగగలదని, పట్టణాల పరిస్థితి మెరుగు కాగలదని ఆశిస్తున్నాము. ★

కలసిపోవడం మేలు కాదా?

జనవాణి

ప్రజాస్వామ్యానికి ప్రతిపక్షం ఓవిధి పటిష్టమైన ప్రతిపక్షం వుంటే నిర్మాణాత్మకమైన పోరాట ప్రయత్నంతో పోరాడగలిగినప్పుడే, ప్రజాస్వామ్యం పరిఢవిల్లగలదు. కాని, అదేమి దురదృష్టమో, కాంగ్రెస్ వ్యతిరేకశక్తులలో ఒక ప్రతిపక్షం మొలకెత్తి చిగురులు తొడగలేకపోయింది. కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు సిద్ధాంతపరంగా ఒకటే అయినప్పటికీ, భౌతికంగా ముక్కలు చెక్కలవుతున్నందువల్లనే ఈ పరిస్థితి. వీటన్నింటినీ ఏకంచేసే ప్రయత్నాలు కూడా తరచు విఫలంగావడం మన దురదృష్టం.

ఇప్పటి ప్రధాన ప్రతిపక్షాలు జనత, అర్స్ కాంగ్రెస్, లోక్ దళ్‌లనే చూడండి. ఇవి మూడు, వాటి నాయకులు సిద్ధాంతపరంగా ఒకే ఆలోచనా ధోరణి గలవారు. కానీ వారిలో ఐక్యతలేదు. ఆ ఏకీకరణ సాధించి, మూడు పార్టీలనూ విలీనంచేసే ప్రతిపాదన ఇప్పుడు లోక్‌దళ్ వైపు నుంచి వస్తున్నది. ఇది అందరూ హర్షించవలసిన విషయం. ఒకే ఆలోచనా ధోరణి, ఒకే ఆర్థిక, సామాజిక, రాజకీయ, సిద్ధాంతాలుగల ఈ పార్టీలు మూడు ఏకమై, పటిష్టమైతే కాంగ్రెస్‌కు మంచి ప్రత్యామ్నాయం రూపొందగలదు.

జనతా వైఫల్యంతో ఈ విలీనాన్ని పోల్చుకొని నిరుత్సాహ పడనవసరంలేదు. జనతాలో అనేకమంది వారికి వీరికి చుక్కెదురు. విధానాలతో, వ్యక్తిగత స్థాయిలో, సైద్ధాంతికంగా ఒకరికొకరికి సరిపడదుకాని జగజ్జీవన్‌రాం, దేవరాజ్ అర్స్, చరణ్‌సింగ్, చంద్రశేఖర్ తదితర నాయకులంతా ఒక కోవకు చెందిన వారు. ఒకపార్టీలోకలసి పనిచేసినవారు. వారు వ్యక్తిగత విభేదాల వల్ల చీలిపోయారేకాని, సిద్ధాంతపరంగా వారికి భేదాభిప్రాయాలులేవు. అందువల్ల ఇప్పటి విలీనంలో అంతగా ఇబ్బంది వచ్చే అవకాశంలేదు.

అందువల్ల ఈ విలీనయత్నం సఫలమై, కాంగ్రెసుకు గట్టిపోటీనివ్వగల ప్రతిపక్షం రూపొందితే మన రాజకీయ వాతావరణంలో ఎంతో మార్పువచ్చే అవకాశంవుంది. ప్రజాస్వామ్యానికి పటిష్టత చేకూరే వీలుకల్గుతుంది.

నెల్లూరు —"కృష్ణ" ★

YUSUFF DRESSES

యూసఫ్ డ్రెస్సెస్

19 జలగం వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్ - నెల్లూరు ఫోన్: 1896

కిట్స్ లుంగీలు, మైలేడీ ట్రౌసియర్స్, నాయుడు హాలు ట్రౌసర్లు, ఫ్లేర్స్ బెల్‌బాటమ్ ట్రౌసర్లు మా ప్రత్యేకత.

దయచేసి ఒక్కసారి విచ్చేయ ప్రార్థన

మావద్ద అన్నిరకములైన రెడీమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు, మినీఫ్రాక్స్, స్ట్రైప్‌లాన్, బాబాసూట్స్, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు, సరికొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సులవారికి అందుబాటులో లభించును. హోల్‌సేలు ధరలకుకూడా మావద్ద లభించును.





నెల్లూరు మునిసిపల్ ఎన్నికలలో 11వ వార్డు అభ్యర్థులుగా అత్యధిక మెజారిటీతో మమ్ము ఎన్నుకున్నందుకు ఓటరు మహాశయులకు, అన్నివిధాలా సహాయం చేసిన స్నేహితులు, అభిమానులు, కార్యకర్తలు అందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొంటూ—

మన వార్డు అభివృద్ధికి మా శాయశక్తులా కృషిచేస్తామని ప్రమాణం చేస్తున్నాము.

—కలవకూరు ప్రభాకర రెడ్డి —ఊటుకూరు కేశవరావు.

కృతజ్ఞతాభివందనము

నెల్లూరు నగర మునిసిపల్ ఎన్నికల్లో నేను బలపరచిన అభ్యర్థులను ఇతర వర్గాలకన్న ఎక్కువగా గెలిపించినందుకు నా కృతజ్ఞతాభివందనలు తెలుపుకొంటున్నాను. సేవకు గుర్తింపు ఉన్నదని ఓటర్లు ఋజువు చేయడం మనమందరము గమనించవలసి యున్నది. కేవలం పదవీవ్యామోహితుడనైన వ్యక్తిగా కాక ఇందిరా కాంగ్రెస్ కార్యకర్తగా, ప్రజాసేవకునిగా మాత్రమే నేను నగర అభివృద్ధికి కృషి చేయగలనని మరొకమారు ప్రమాణం చేస్తున్నాను.

ముందు ముందుకూడా నా సేవాకార్యక్రమాలకు మీరు తోడ్పడగలరని విశ్వసిస్తున్నాను.

—కె. వి. సుబ్బారెడ్డి
ఎం. ఎల్. ఏ.

నెల్లూరు మునిసిపల్ ఎన్నికలు : ఓట్ల వివరాలు

75 శాతం పోలయ్యాయి!

నెల్లూరు మునిసిపల్ ఎన్నికలలో దాదాపు 75 శాతం పోలింగు జరిగింది. మొత్తం 43 వేల ఓటర్లకుగాను దాదాపు 32 వేల మంది ఓటువేశారు. 24 వార్డులో అత్యధికంగా 90 శాతం; 13 వార్డులో అత్యల్పంగా 63 శాతం పోలయ్యాయి.

మొత్తం 240 మంది అభ్యర్థులు రంగంలో ఉంటే 152 మంది డిపాజిట్లు కోల్పోయారు.

వార్డులవారీగా, ఓటింగు వివరాలివి.

బ్రాకెట్లలోని అక్షరాలు అ- ఆవం, కా- కాంగ్రెస్, ప్ర- ప్రజా, దా- దాలు, జ- జనతా, స్వ- స్వతంత్రులు.

1 వ వార్డు

పోలైన ఓట్లు :	3088
చెల్లనివి :	87
సుంకర చెన్నయ్య (స్వ) :	1665
గౌస్ మొహిద్దీన్ (స్వ) :	1300
అరవ ఈశ్వరయ్య (జ) :	471
గడ్డం రమణయ్య (అ) :	159
వాగేటి పూర్ణ మల్లికార్జునేశ్వరరావు (జ) :	44
పోమల పోశమ్మ (కా) :	3

406 ఓట్ల మెజారిటీతో సుంకర చెన్నయ్య గెల్చారు.

2

జనరల్

పోలైనఓట్లు:	4588
చెల్లనివి:	270
ఏరుపాటి తిరుపాలునాయుడు (స్వ)	1693
మహమ్మద్ అబ్దుల్ షుకూర్ (అ)	1234
మిట్టా చంద్రశేఖర్ (కా)	: 1185
మన్నేపల్లి వెంకటరత్నం (స్వ):	148
షేక్ బాబు (స్వ):	136
షర్ఫుద్దీన్ జిలానీబాషా (స్వ):	22

రిజర్వుడు

చెల్లనివి :	303
వెల్లంపల్లి మస్తానయ్య (ప్ర):	1751
వేలూరు ఆదిశేషయ్య (అ):	1241
శ్రీరామ మాలకొండయ్య (కా):	1131
ఈగా వెంకయ్య (స్వ):	102

510 ఓట్ల మెజారిటీతో ప్రజాపార్టీ అభ్యర్థి వెల్లంపల్లి మస్తానయ్య గెల్చారు.

3

పోలైనవి :	4175
చెల్లనివి :	70
వంటేరువారి మాలకొండారెడ్డి (ప్ర)	1836
పాదర్తి ముత్యాలుశెట్టి (అ) :	1041
రాంభొట్ల కన్నయ్య (కా) :	683
కొత్త రాజేశ్వరమ్మ (కా) :	511
వి. సుబ్బారావు (స్వ) :	15
ఆకుల రామయ్య (స్వ) :	11

795 ఓట్ల మెజారిటీతో మాలకొండారెడ్డి గెలుపొందారు

- కొరవ 11 వ పేజీలో

గూడూరు: 39మంది డిపాజిట్టు కోల్పోయారు!

గూడూరు మునిసిపాలిటీ మొత్తం వార్డులు 17; స్థానాలు 24 మొత్తం ఓట్లు 29 690; పోలైనవి. 24031 ఫలితాలు, ఓట్ల వివరాలు ఇవి.

[అ-కాసానిరెడ్డి శ్రీ- శ్రీనివాసులు రెడ్డి]

1 వ వార్డు

పోలైనవి	1831
చెల్లనివి	61
కోడూరు శ్రీనివాసులురెడ్డి [అ]	883
వై. చలపతిరావు [శ్రీ]	737

గిరిజన రిజర్వుడు

పోలైనవి	1020
చెల్లనివి	50
ఈగా లక్ష్మయ్య [అ]	851
తిరుమలశెట్టి పోలయ్య [శ్రీ]	119

2

పోలైనవి	1595
చెల్లనివి	79
షేక్ మస్తాన్‌సాహెబ్ [అ]	450
కట్టా సుబ్బారెడ్డి [శ్రీ]	379
దేగపూడి రామచంద్రారెడ్డి [ఇం]	347
షేక్ అబ్దుల్ లతీఫ్	341

హరిజన రిజర్వుడు

పోలైనవి	1515
చెల్లనివి	88

గరికోట శివయ్య [సిపిఐఎం] 709, బొంగరాల చిన్నయ్య [అ] 485, వగ్గు పోలయ్య [శ్రీ] 313.

ఫలితాలు- ఓట్ల వివరాలు

3

పోలైనవి	1529
చెల్లనివి	49

ఉల్లపాటి గోపాలరెడ్డి [అ] 958, మూలం వెంకటరమణయ్య [శ్రీ] 513, కర్నా వనోరత్నం [ఇం] 9.

తి

పోలయినవి	1529
చెల్లనివి	53

జోపివర్తి నారాయణమ్మ [అ] 905, ఒంటెద్దు జయమ్మ [శ్రీ] 571.

4

పోలయినవి	1321
చెల్లనివి	117

పేం రమణమ్మ [అ] 420, పొత్తూరు వెంకటరామయ్య ఇండి 344 అప్పగి ప్రభాకరరావు [శ్రీ] 281, అబ్దుల్‌వాహబ్ 98, వి. కె. రామానుజం [ఇండి] 61.

హరిజనులు

పోలయినవి	1321
చెల్లనివి	78

జోగి మస్తానయ్య [శ్రీ] 648, వడ్రి ఆదిశేషయ్య [అ] 595.

5

పోలయినవి	1521
చెల్లనివి	87

ఎ. వి. రమణయ్య [అ] 454, ఎస్. వి. రమణయ్య [శ్రీ] 412, పఠాన్ అలీఖాన్ ఇండి 353, షర్ఫుద్దీన్ గౌస్ మొహిద్దీన్ ఇండి 215

హరిజన రిజర్వుడు

పోలయినవి	1542
చెల్లనివి	84

పుట్టు ఉదయకుమార్ [ఇండి] 599, పుచ్చలపల్లి పెంచలయ్య (శ్రీ) 385, అల్లూరు సుబ్బయ్య (ఇం) 272, పిండి ధాన్యారావు (అ) 246, ఎం. వీరాస్వామి (ఇ) 26 మాతంగి శ్యామసుందరరాజు (ఇం) 9.

6

పోలయినవి	1516
చెల్లనివి	57

ఓడూరు మహబూబ్‌గౌస్ మొహిద్దీన్ ( ) 944, వేలూరు వరదారెడ్డి (శ్రీ) 585

గిరిజన రిజర్వుడు

పోలయినవి	1425
చెల్లనివి	11

నహెచ్, రమణయ్య (అ) 594, ఆవుల వెంకటశేషయ్య (శ్రీ) 820.

7

పోలయినవి 1425, చెల్లనివి 32

కోడూరు సుందరరామిరెడ్డి (శ్రీ) 798

- కొరవ 8 వ పేజీలో

కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.



20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ కేశవు నేషనల్ వారిది. నిర్మాత : ఇండో నేషనల్.

కనుమూరులో కలరా- ఐదుగురి చావు.

కనుమూరులో కలరా వ్యాధి వల్ల ఐదుగురు మరణించారని వింటున్నాము. దాదాపు నలభై మందికి వ్యాధి సోకిందట. వైద్య ఆరోగ్యశాఖ వారి దృష్టికి పదిహేను రోజుల క్రితం వచ్చినప్పటికీ, నిన్న ఎ. డి. ఎం. ఒ. స్థాయి అధికారులు కనుమూరు వెళ్ళివచ్చినారు.

కనుమూరు యాత్రాస్థలం. మస్తానయ్య దర్గాకు ఎన్నడూ లేనందున జనం వస్తుంటారు. ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారి ద్వారా ఆ వ్యాధి ఇతర ప్రాంతాలకు వ్యాపించే ప్రమాదం ఉన్నది. కనుక జాగ్రత్తగా ఉండి ఈ వ్యాధి ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ప్రమాదం లేకుండా ఐదుగురు చనిపోయినదాకా కనీసం వైద్య శాఖ వారు చేసిన పనులేమిటో తెలియవలసి ఉంది.

గూడూరు తడ రోడ్డు.

అది జాతీయ రహదారేనా?

గూడూరు నుంచి తడదాకా రోడ్డుమీద ఒక్కసారి ప్రయాణం చేస్తే, "ఏ రోడ్డు చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం; రహదార్ల చరిత్ర సమస్తం దుమ్ముధూసర

జిల్లావార్తలు

పరిష్వంగం" అన్నట్లుగా ప్రసాద్ గారి మాటలు జ్ఞాపకం రాకతప్పదు. దాన్ని జాతీయ రహదారి అని చెప్పుకోడానికి అధికారులకు సిగ్గు వేయకపోదా అనిపిస్తుంది.

గూడూరు నుంచి వాకాడు మైళ్ళ రోడ్డు బాగుంటుంది. ఆ తర్వాత అది రోడ్డు కాదు; అక్కడక్కడా విశాలంగా. రెండు వాహనాలు ధారాళంగా పోవడానికి వీలుగావున్నరోడ్డు అక్కడక్కడ ఇరుకై పోతుంది. ఇక అక్కడినుంచి అడుగడుగునా గుంటలు గతుకులే!

వర్షం కురిస్తే చూడాలి ఆ రోడ్డు సౌభాగ్యం. ఎక్కువగా వచ్చే వాహనం రోడ్డు దిగదు; దిగితే దాని పని అంతే. ఇంత అధ్వాన్నంగా ఉన్న రోడ్డు దేశమంతా వెతికినా దొరకదు. అదే, ఇటు గూడూరు నుంచి కావలి, ఒంగోలు, ఇంకా పైదాకా చూడండి; జాతీయ రహదారి ఎంత విశాలంగా, అద్దం లాగా ఉంటుందో. మరి ఆ మాత్రం ఈ గూడూరు - తడ మధ్య రోడ్డును కూడా ఎందుకు బాగుచేయకూడదు?

ఆత్మకూరు అగ్నిప్రమాదం

ఆత్మకూరు తాలూకా పెదఅబ్బిపురంలో 31 తేదీ అగ్నిప్రమాదం సంభవించి, దాదాపు ఇరవై ఇళ్ళు పరశురామప్రీతి అయ్యాయి. నెల్లూరు నుంచి ఫైరింజను వచ్చేంతదాకా మంటలు ఆర్పే దిక్కు లేదట. ఆత్మకూరులో ఫైరింజను వుంది కాని, దానికి వగ్గా అవ్వదే జబ్బు చేసిందట.

శాసనసభ్యులు శ్రీ సిహెచ్. రమణయ్య అరోజునే చార్జీ తీసుకున్నారు. వెంటనే ఆయన అగ్నిప్రమాద స్థలానికి వెళ్ళి బాధితులను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి రూ. 150 లు సంతున ఇచ్చారు.

ఆర్. డి. ఓ. వీడ్కోలు

'అధికారాంతమున జూడవలెన్ ఆ య్య సౌభాగ్యముల్' అన్నారు కానీ, ఈ రోజుల్లో బదిలీ యాంతమున కూడా చూడవచ్చు. అధికారి బదిలీపై వెళ్ళిపోతే, ట్రాన్స్‌ఫర్ తర్వాత ఊరూరా వీడ్కోళ్ళు ఇచ్చారు.

నెల్లూరు ఆర్. డి. ఓ. శ్రీ యు. సత్యనారాయణమూర్తి అంతటి జనప్రియుడు, సౌమ్యుడు, సజ్జనుడు కావడంవల్లనే ఆయనకు ఘనంగా వీడ్కోళ్ళు లభిస్తున్నాయి. 4 తేది ఆత్మకూరులో వీడ్కోలు సభే కాదు, సన్మానం కూడా. జిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ నరసింహం ఆయన ఉద్యోగ ధర్మ నిష్ఠను శ్లాఘిస్తూ ప్రసంగించారు.

6 తేది పొదలకూరులో సమితి అధ్యక్షుడు శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు అధ్యక్షతన వీడ్కోలు సభ జరిగింది. అందరూ ఆర్. డి. ఓ. ను ప్రశంసించారు.

అన్నారెడ్డిపాళెం వర్ధంతి

అన్నారెడ్డిపాళెం సర్దార్ యువక మండలి, తమ వ్యవస్థాపకుడు స్వర్గీయ గది నరసారెడ్డి ద్వితీయ వర్ధంతి 4 తేది జరుపుకున్నది. మొగ్గల్లోనే వాడి రాలిపోయిన ఆ యువకునికి పిరాజూలర్పించింది.

సభను, సర్పంచ్ శ్రీ పులగం శివ వెంకురెడ్డి అధ్యక్షించారు. ఈ సందర్భంగా జరిగిన ఆటల పోటీల విజేతలకు శ్రీ గది వెంకట సుబ్బారెడ్డి బహుమతులిచ్చారు.

శ్రీ తిమ్మారెడ్డి సంజీవరావు, శ్రీ పుట్టా శేషురెడ్డి, శ్రీ ఎ. వెంకయ్య తదితరులు మాట్లాడారు. మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. రామిరెడ్డి వందనాలు చెల్లించారు.



బెంగళూరు ఐర్ ఆర్ హోటల్లో జులై, నెల్లూరీయుడు కె వి రమణారెడ్డి కుమార్తె అనురాధ. అమెరికావాసి డాక్టరు జనార్దనరెడ్డి వివాహం ఇటీవలం బెంగుళూరులో వైభవంగా జరిగింది.

కావలి శిక్ష

1979 ఏప్రిల్ 4 తేది కావలితాలూకా బిట్రగుంట సమీపంలో పమువులేటి వెంకమ్మ అనే యువతిని మానభంగం చేశారన్న నేరారోపణను కావలి సబ్‌జడ్జి విచారించి ముద్దాయిలు పాలిచర్ల రమణయ్య, వందిపాటి రమణయ్య అనే ఆరు ధతీయులకు ఐదు సంవత్సరాల శిక్షవిధిస్తూ తీర్పుచెప్పారు. ఈ మానభంగం జరిగేసమయంలో ఆ వెంకమ్మ భర్త ఆరోగ్యాన్నే వున్నాడని అతర్ని ఇంట్లో నుంచి బయటకులాగి కాళ్ళుచేతులు కట్టివేసి అతని ఎదుటనే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాసిక్యూషన్ కథనం.

ఈకేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ కె. కోదండరామరెడ్డి, ముద్దాయిల పక్షంగా శ్రీ బి. దశరథరామయ్య వాదించారు.

★

BON VOYAGE

We are happy to announce
And wish that our dealer at Nellore
Mr. P. RAVINDRA BABU
of Sainathan & Co., and
Mr. ANAH RAM NARAYANA REDDY
as his Gueist are leaving for
South East Countries
for two weeks towards the
lifting of Rallis fans in foreign
Tour Scheme

WILL HAVE A HAPPY TOUR

RALLIS INDIA LIMITED
MADRAS


ఫోన్ : 445, 438



నన్నకారు రైతులపాలిటి వరప్రసాదిని
మిట్సుబిషి పవర్ టిల్లర్
అమ్మకం మరియు సర్వీస్‌నకు

ఇండస్ట్రియల్ ఇంజనీర్స్
(ఆథరైజ్డ్ డీలర్స్)
ఆర్. ఆర్. స్ట్రీట్ - నెల్లూరు.

శ్రద్ధాంజలి



ప్రియమైన తల్లి
అనురాగ కల్పవల్లి
భువినుండి దివికేగిన
కమనీయ మూర్తి

మా తల్లిసమానులైన

శ్రీమతి చింతాల వెంకటలక్ష్మమ్మ

3—8—81 తేది స్వర్గస్థులైరి. వారికిదే మా

మా శ్రద్ధాంజలి

ఉప్పాల రమేష్‌బాబు, పమువులేటి బాబూరావు, Sk. అయూబ్, పోలిసెట్టి మురళీ కృష్ణ, బాబా భాస్కర అరుణ్ కుమార్, చక్కా శేషగిరావు, నఫ్యూద్ ఖయూబ్ రఫీద్ - కావలి.

స్వాతంత్ర్యం మన జన్మహక్కు

34 సంవత్సరాల స్వాతంత్ర్యం

ఇంకెప్పటికీ నిలుపుకొందాం

భారతీయులందరికీ

మా శుభాకాంక్షలు

M/s సి.చంద్ర మోహన్ రెడ్డి అండ్ కంపెనీ

ఇంజనీర్స్ అండ్ కంట్రాక్టర్స్

ఫోన్ : 1	ఫోన్ : 34
హెడ్ ఆఫీస్ :	బ్రాంచ్ ఆఫీస్ :
దేవనిరి-581 132	పట్టణ-584 121
N. H. - 4	N. H. - 13
పూనా-బెంగుళూరురోడ్	చిత్రదుర్గ-షోలాపూర్‌రోడ్

నెల్లూరు మున్సిపాలిటీ విశ్లేషణలు

ముఖ్యమంత్రి రాకరద్దు

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య నెల్లూరు 29 తేదీ వస్తా 31 తేదీ వెళ్తారని వుంది కాని ఎందువల్లనో కార్యక్రమం రద్దయింది

విద్యార్థుల సమ్మె

వెంకటగిరి స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలబోధిని హైస్కూల్ విద్యార్థినులు 11 వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు. 6, 7 తరగతుల పాఠ్యాంశాలు తిగ్గిరాలని; పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని వారు కోరుతున్నారు.

మూడు వారాలు కావస్తున్నా ఇంకా కొన్ని పాఠశాలలు తెరుచుకోలేదు. మరి విద్యార్థులు సమ్మె చేయక ఏమి చేస్తారు?

కిరోసిన్ కటకట

కిరోసిన్ ఇల్లూరిబోతున్నది. ఏమైనా దిక్కా? ఎందుకీ ఈ కష్టాలు?

పెద్దపప్పూరం-అంతా క్షేమం!

ఈరోజు తెల్లవారుజామున 3 గంటలకు పెద్దపప్పూరం జరిగిన [illegible] షెడ్యూల్ ప్రకారమే [illegible] జరిపించారు.

పెళ్లివారికి గుంటూరు ప్రాంతంలో చీరా నుంచి మద్రాసు వెళ్లేదివరకు ఎక్కడా 8374 దిక్కుమాలిన లారీ పడుగుపాడు ఓవర్ బ్రిడ్జి మీదనుంచి అమాంతం క్రిందపడిపోయింది. దానివల్ల 60 అడుగుల లోతు లారీలో డ్రైవరు క్లీనరు కాక మరొక మనిషి ప్రయాణిస్తున్నట్లు కూడా వున్నారు. ఎట్లా జరిగిందో ఆశ్చర్యంగా వుందిగాని, అందరూ క్షేమంగా బయటపడ్డారు. డ్రైవరు చెప్పే దెప్పటి వరకు చెప్పకుండా తప్పించుకొని, మిగతావాళ్ళను హాస్పిటల్లో చేర్పించాడట. ఎప్పటికి దుంపతెగ చెప్పాడో కాని గోడకుట్లు వున్నాయి.

చదరంగం

నెల్లూరులో ఎన్నెన్నో సంఘాలు వున్నాయి కాని, చదరంగానికి లేదు. ఈ అభిరుచిని ప్రోత్సహించాలని నెల్లూరీయులెందువల్లనో నిర్లక్ష్యం చేశారు. ఇన్నాళ్ళకు, మొన్న 7 తేదీ పదిమంది యువకులు కలసి చదరంగం సంఘం ఏర్పాటు చేసుకొన్నారు. దీనికి డాక్టర్ ఎం. శ్రీధర్‌రావు అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. రామమూర్తి, కార్యదర్శిగా శ్రీ ఎ సుధాకరరావు, సహాయ కార్యదర్శిగా టి. రి. హృదయప్రసాదరావు, ని. ఎస్. ప్రసాద్, కోశాధికారిగా శ్రీ పి. దయాకరరెడ్డి ఎన్నికయ్యారు.

కొత్త కాంపిటీషన్ మీద పోటీలు 16 నుంచి 18 తేదీలకా ముద్రాసుబస్టాండు దగ్గర కృష్ణాక్లినిక్‌లో జరుగుతాయట.

సీటీబస్సులు

ఎట్టకేలకు సీటీబస్సులు తిరగబోతున్నాయి. రిజర్వేషన్ కోసం ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలయ్యాయట.

— కొరవ 7 వ పేజీలో

సింహపురి సింహాసనం ఎవరిది?

ఈవారమూ అదే ప్రశ్న!

సింహపురి సింహాసనం ఎవరిది అని గతవారం ఒగ్రవ్వ వేశాము. వలిశాది ప్రకటి వంటిన ఆది ఈవారమూ ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నది. ఏ ఒక వర్గానికీ మెజారిటీ రాలేదు. ఏ రెండు వర్గాలో, లేక రెండు వర్గాలతోరు వ్యక్తిగతంగా మరి కొందరో ఏకమైతేతప్ప ముసిసిపాలిటీని పట్టుకొనేంతంగా ఎవరికీ లేదు. ఏవర్గానికి ఎన్ని సీట్లొచ్చాయి అనేది ఫలితాలు పూర్తిగా వెలువడితేగాని తేలదు. అయితే ప్రస్తుతానికి ఒక విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తున్నది. అదేమంటే ఈ ఎన్నికలలో ఏ ఒక్క వర్గమూ ఒంటరిగా పూర్తి మెజారిటీ సీట్లు గెల్చుకోవడం అసంభవం.

ఇంకో ప్రధానాంశం బేధ పరిణామం కనపడుతూంది. ముసిసిపల్ చేర్మన్ పైన చేర్మన్ అభ్యర్థులను పార్టీ ప్రకటించే ఆలోచనొకటి అంజయ్య దృష్టితో ప్రవేశించిందట. ఒక్కొక్కళ్లకు ఒక్కొక్క వరి కింకజ్జి కూడా విడుమించారట. నెల్లూరుకు శ్రీమతి పరోబిపిల్లారెడ్డి వరికింకు రాబట. పార్టీ అభ్యర్థిని నిర్ణయించి, ఆ ఆదేశాలకి అందరూ బద్ధులయ్యట్లుంచే వీలు కే లేదు; ఇం. కాం. కు చెందిన మూడుగ్రూపులు కలసి 28 మంది వున్నారు. ఇది బరిగిశే పిట్టపోరు పిట్ట పోరు పిల్లి దీర్చినట్లవుతుంది. కాని, అందరూ పార్టీ ఆదేశాలకి కట్టుబడతారా? ధిక్కరించే సాహసానికి ఎవరైనా పూనుకుంటారా? వీటికి ఈరోజే సమాధానాలు చెప్పలేము.

నెల్లూరు మునిసిపల్ ఎన్నికల సమీక్ష

తవవట్టును విశ్వసిస్తున్నారు. ఈలెక్కన చూస్తే కె. వి. సుబ్బారెడ్డి - దాదు వర్గం మధ్య సాగిన రాజీనామాషణ వంటంతిమై ఒకటిగా పోటీకి విలంబిచివుంటే, మెజారిటీ సీట్లు గెల్చుకోవివుండురేమో నపిస్తుంది.

ఇప్పుడు ఓట్లుచేజారిపోయి, సర్దుబాటు ప్రారంభమైంది. కె వి సుబ్బారెడ్డివర్గం నుండి రాకపోకలేమీ కనపడవు. అట్లనే ఆనంవర్గంనుండి పోయేవారు లేరుగాని, వచ్చేవారిని రాబట్టుకోవడంకోసం ప్రయత్నాలు జరుగుతున్నట్లున్నాయి. వ్యతిరిక్తుల నుండి సుబ్బారు దాదు వర్గంనుండి కనీసం ఒకరు రెండు వైపుల రావచ్చునని ఈ వర్గంవారి నమ్మకము తమ: ర్గ 14 సంఖ్యకు చేరుకున్నపుడు, రెక్కలు విరుగుదు రావడం కష్టమేమీకాదని వారి విశ్వాసమట. వీరికి అక గొల్పుతున్న అనదు గురు ఎవరో తెలియదు. దాదివర్గం తమ బలం పదికి పెరుగుతుందని అశిస్తున్నట్టుంది తమనుండిపరి వేళ్ళు వెళ్లకుండా వెయ్యగలిగినా ఆనంవర్గం దాదివర్గం పరిశోధించి: వారి నమ్మకాలేమిటో పరిశీలించి: వారి నమ్మకాలేమిటో పరిశీలించి: వారి నమ్మకాలేమిటో పరిశీల

అందరికీ వందనాలు!



ముస్తాక్ అహమ్మద్

మునిసిపలు ఎన్నికలలో, నా విన్నపం మన్నించి, నా అన్నయమారుడు ముస్తాక్ అహమ్మద్‌ను 28వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నుకున్న ఓటర్లు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరికీ నా వందనాలు! వార్డు అభివృద్ధికి అహర్నిశం కృషి చేయగలనని, ఈ సంతోష సమయంలో హామీ ఇస్తున్నాము.



హాజీ మహమ్మద్ హైదర్
మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్



మీ అభిమానం తిరిగివ్వలేనిది

మీ ఆదరణ మరువలేనిది!

మునిసిపల్ ఎన్నికలలో 10వ వార్డు కౌన్సిలర్‌గా నన్ను గెలిపించిన ఓటర్లందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు! నా విజయానికి కృషిచేసిన మిత్రులు, కార్యకర్తలు, ప్రత్యేకంగా ఎం.ఎల్.ఎ. శ్రీ కె. వి. సుబ్బారెడ్డిగారికి నా అభినందనలు. 8వ ఎన్నికలలో మీరందరూ నాపై చూపిన అభిమానం తిరిగివ్వలేనిది; ఆదరణ మరువలేనిది. వార్డు అభివృద్ధికి కృషి చేయడంద్వారా మీ రుణాన్ని తీర్చుకోగలనని మాట ఇస్తున్నాను.

-వేమిరెడ్డి కోటారెడ్డి



-ఎన్నికలలో నిలబడమని
ప్రోత్సహించిన హితైషులకు

-విజయంకోసం అహర్నిశం
కృషి చేసిన కార్యకర్తలకు

-నా గెలుపును తమదిగా భావించి
అండగా నిల్చిన అభిమానులకు

-కలిసి పనిచేసిన మిత్రులకు
తోడుగా నిల్చిన శ్రేయోభిలాషులకు

-నన్ను ప్రతినిధిగా ఎన్నుకొన్న
ఓటరు మహాశయులకు

-నా విజయానికి కారకులైన
ఇంకా ఎందరికో.....

నా హార్దిక వందన నందనాలు

ఆనం వివేకానందరెడ్డి,
10 వార్డు కౌన్సిలర్



జనార్ధనరెడ్డిది ఘన విజయం- శ్రీనివాసులురెడ్డిది ఘోర పరాజయం!

గూడూరు ఫలితం స్పష్టంగా తేలిపోయింది. జనార్ధనరెడ్డి వర్గం మంచి మెజారిటీ సాధించింది. 18 నుంచి 18 స్థానాల దాకా రావచ్చునన్న నమ్మకంలో వుండిన శ్రీనివాసులురెడ్డి వర్గం దారుణంగా దెబ్బతిన్నది.

తిరుమలదాస్కార్ 6 రిజర్వుడు వార్డులో శ్రీ రె. చేర్మన్ అభ్యర్థి షుప్పల వల్లి పెంచలయ్యను ఓడించారు.

టౌన్‌షిప్ అకర్షించిన 9వ వార్డు ఫలితం శ్రీ రె. కు అనుకూలమైంది. జ. రె. అభ్యర్థి వాయుగుండ్ల సుబ్బరామి రెడ్డి సుంకర రామమోహన (జ రె) మాత్రం అనుకున్నట్లె, మంచి ఆధిక్యతతో విజయం సాధించారు. 1వ వార్డు ఫలితంకూడా జ. రె. కు అనుకూలమైంది. కోడూరు శ్రీనివాసులురెడ్డి దాదాపు 100 ఓట్ల మెజారిటీతో గెల్చారు.

2 రిజర్వుడు వార్డు సి. పి. ఎం కు దక్కింది. గరికతోట శివయ్య గెల్చారు.

జ. రె. వర్గం ప్రముఖుడు అబ్దుల్ లతీఫ్ చాలా వెనుకపడ్డారు. స్వతంత్రుడు షేక్ మస్తాన్‌సాహెబ్ గెలుపొందారు.

సి. పి. ఐ. ఘోరంగా దెబ్బతిన్నది. ఆ పార్టీ నాయకుడు సి. పి. వల్లయ్య 11 వార్డులో రావత్తు కోల్పోయారు. బి. జె. పి. గతి కూడా అంతే.

ఈ చేర్మన్ ఎన్నికవిషయానికొస్తే పరిస్థితి స్పష్టమే. జ. రె. వర్గం, తమ అభ్యర్థి

— కొరవ 7 వ పేజీలో

గూడూరు మునిసిపల్ ఎన్నికలు

జనార్దనరెడ్డి వర్గానికి 14 స్థానాలు లభించినా, ఈ కౌన్సిలర్లు ఇద్దరు బయట చెప్పాలా శ్రీనివాసుల... కౌన్సిలర్లు చెప్ప...

ఈ ఫలితాలలో చెప్పుకోదగిన విశేషం - ఉభయుల చేర్మన్ అభ్యర్థులు ఓడిపోవటం. జ. రె. చేర్మన్ అభ్యర్థి వల్లి ఆదిశేషయ్య 4 రిజర్వుడు వార్డులో శ్రీ రె. అభ్యర్థి తోగి మస్తానయ్య చేతిలో ఓడిపోయారు. స్వతంత్రుడు. పుట్టా ... శెట్టి. మాజీ కాంగ్రెస్ మాగుంట రంగారెడ్డి చేతిలో పరాజితులైనారు. శెట్టిగారు ప్రచారం ప్రధానంగా సాగించినమేరకు ఇంటింటికి తిరిగి తిరుపతి ... మందారప తిరుపతి వెంకన్నేశారు ఇద్దరు కూడా ఆయనను రక్షించలేదు.

గ్యారంటీ అనుకున్న 6 వార్డు శ్రీ రె. అభ్యర్థి అపూ కొండయ్య 138 ఓట్ల తేడాతో పరాజితులైనారు.

బలాబలాలు ఇంకా అస్థిరమే!

కావలి మునిసిపల్ ఎన్నికలు పోరాపోరీగా, పీచా చేసా అన్నట్లు జరుగుతున్నాయి. ఫలితం 'ఎలక్షన్ జ్యోతిష్యులకు' కూడా అంతుచిక్కనట్లుందని మేము రాశాము. ఐతే ఎలక్షన్ పండితులు చెప్పదేవారిదాకా పోవనవసరంలేకుండానే, దాదాపు మా అంచనాయే నిజమైంది. ఇంచుమించు అన్ని వార్డులలో మేము ఊహించినట్లుగానే ఫలితాలు వచ్చాయి.

మొత్తం 20 కౌన్సిలర్ల స్థానాలలో పదిస్థానాలు శాసనసభ్యుడు యానాదిరెడ్డి వర్గానికి దక్కాయి, ఎనిమిదిస్థానాలు సమితిరాజా అయ్యపరెడ్డి వర్గానికి చేజిక్కాయి. ఇద్దరు స్వతంత్రులు ఎన్నికయ్యారు.

వార్డులవారీగా గెలుపొందిన అభ్యర్థులు వీరు.

యానాదిరెడ్డి వర్గం

2 వార్డు రిజర్వుడు పల్లా రమణమ్మ 3 వార్డు చలవాది వెంకట సత్యనారాయణ 4 పేరూరి నటరాజయ్య, 6. కేతిరెడ్డి చంద్రమోహనరెడ్డి. 7. షేక్ రహంతుల్లా. 12 బెజవాడ నాగేశ్వరరావు, 12. రిజర్వుడు ఏకుల ప్రసాదరావు 13. బాల్వి 14. పద్యుద్ సలీం, 14. రిజర్వుడు మల్లె తిరుమలదాస్కార్.

అయ్యపరెడ్డి వర్గం

1 వార్డు - పూనూరు రామచంద్రారెడ్డి 2. కేతిరెడ్డి వల్లికార్జునరెడ్డి, 5. షేక్ మస్తాన్ 5రి. సెట్టిపల్లి తిరుపాలు 8రి. బొమ్మ కోదండం, 8. దాసిలూరి రాజశేఖరమూర్తి 9. / సి. కు మస్తాన్. 11. ఎ రంగరాజు.

స్వతంత్రులు

7 రి. కర్రెద్దుల దుర్గమ్మ 10. రి సాయిరాజా.

ఫలితాలలో అన్నింటికంటే ఏమంత చెప్పుకోదగినది ... ఆ వర్గాలు ప్రతిష్ఠా ధారపోసి, దాదాపు పోరాటం జరిగిన 3 వ వార్డులో, అయ్యపరెడ్డి వర్గానికి చెందిన కేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి నూరు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇద్దరి అభ్యర్థులు ఆ వార్డులో వుంటుండటం ...

సిపిఐ సి పి ఎం లు రెండూ ఘోరంగా దెబ్బతిన్నాయి. గతంలో ఎం ఎల్ సి మాధవరావుగారు లోక్‌దళ్ తరఫున నిలబెట్టిన అభ్యర్థికూడా ఓడిపోయాడు.

జిల్లా యూత్ కాంగ్రెస్ ఐ అధ్యక్షుడు వెంకటేశ్వరచౌదరి అయ్యపరెడ్డి వర్గం నుంచి చీలిపోయి, సొంతంగా ముగ్గురు అభ్యర్థులను నిలబెడితే ముగ్గురూ మూడు బాగా ఓడిపోయారు. మాజీ మునిసిపల్ వైస్‌చేర్మన్ చల్లా సత్యనారాయణగుప్త అయ్యపరెడ్డి వర్గంలో వుంటూనే. సొంతవారి ఇద్దర్ని - వారిలో ఆయన కుమారుడు - కావలి 'ప్రసిద్ధపౌరుడు' కర్రెద్దుల జయపాల్ సోదరుడు ఆనందరావు 14

కావలి మునిసిపల్ ఎన్నికలు

దొరకడు - నిలబెట్టుకుంటె, ఇద్దరూ పది వార్డులో రిజర్వుడు స్థానానికి పోటీచేసి ఓడిపోయారు.

_కొరవ 10 పేజీలో

దుప్పూరు రమణమ్మ మహిళా కళాశాల

గూడూరు - నెల్లూరు జిల్లా

పై కళాశాలలో ఈ విద్యా సంవత్సరమునకు మొదటి సంవత్సరము ఈ క్రింది కోర్సులలో చేరుటకు అర్హతగల బాలికల నుండి నిర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1 రెండు సంవత్సరముల ఇంటర్మీడియెట్ కోర్సు :
   1. హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్.
   2 కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్
   3 బయాలాజికల్ మరియు ఫిజికల్ సైన్సెస్
   4. మేథమేటిక్స్ మరియు ఫిజికల్ సైన్సెస్ మరియు
   5 అకౌంట్స్ మరియు టాక్సేషనులో వొకేషనల్ కోర్సు
2. మూడు సంవత్సరముల డిగ్రీ కోర్సులు బి. ఎ.
   1. ఎకనామిక్స్, హిస్టరీ పాలిటిక్స్
   2. తెలుగు, హిస్టరీ, పాలిటిక్స్
3 బి. కాం.

అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు రూ 5.00 లు వ్యక్తంగా చెల్లించిగాని, రూ 5.00 లు విలువగల క్రాసుచేయబడిన పోస్టల్ ఆర్డరు లేదా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా "డాక్టర్ సి ఆర్. రెడ్డి, ఎం. ఎస్. ప్రెసిడెంట్, దుప్పూరు రమణమ్మ మహిళా కళాశాల, గూడూరు వద్ద నుండి పొంద వచ్చును పోస్టుద్వారా దరఖాస్తులు పొందగోరువారు 0.65 పైసల స్టాంపులతో స్వంత చిరునామాగల కవరు జతచేయవలెను. పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు పై చిరునామాకు తే 20 - 8 - 81 ది గావి అంతకు లోపుగాని చేరవలయును

ఈ కళాశాలలో పనిచేయుటకు ఈ క్రింద పేర్కొనిన శాఖలలో లెక్చరరు ఉద్యోగమునకు MA /M. Sc /M. Com. లో ప్రథమ / ద్వితీయ శ్రేణులలో 55% తక్కువ మార్కులు లేకుండా ఉండే మహిళల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. రిటైర్డ్ అయిన (60 సం॥కు మించని 50 సం॥ దాటిన) వారు కూడా దరఖాస్తు చేయుటకు అర్హులు.

శాఖలు:-
1. ఇంగ్లీషు, 2 తెలుగు, 3 ఫిజిక్స్ 4 కెమిస్ట్రీ 5 బాటనీ 6 జువాలజీ 7 కామర్స్. 8. హిస్టరీ 9 ఎకనామిక్స్.

దరఖాస్తులు పూర్తి వివరములతో (బయోడెటా) ఈ క్రింది చిరునామాకు తే 20 - 8 - 81 ది లోపల పంపవలయును. ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చుతో రావలయును.

డా॥ సి. ఆర్. రెడ్డి, M. S,
ప్రెసిడెంట్ : దుప్పూరు రమణమ్మ మహిళా కళాశాల
గూడూరు - 524101 - నెల్లూరు జిల్లా.

షరా:- అభ్యర్థులు ఒక కాపీ డి. ఇ. ఓ నెల్లూరు, మరో కాపీ రిజిస్ట్రార్ శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ తిరుపతికి పంపవలయును.

ది నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బను బ్యాంక్ లిమిటెడ్,

(నెం. 2319)

16/710/1.2 శంకర అగ్రహారం-నెల్లూరు.

మహాజనసభ నోటీసు

ఈ బ్యాంకుయొక్క మహాజనసభ (General Body Meeting) తే 6-9-81 ది ఆదివారము సాయంత్రము 4 గంటలకు యీ బ్యాంకు భవనమున జరుగును. కావున బ్యాంకు సభ్యులందరూ సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది.

(పాలకవర్గం అనుమతిన)

ఆరిగెల సుబ్బరామయ్య.

నెల్లూరు తే 18.8.81 ది అధ్యక్షులు.

అన్నిచోట్లా ఋజువు కాబడిన మోటర్ స్టార్టరును ఎంచుకోండి

ఎల్ & టి ఎమ్ కె 1 డి ఓ ఎల్ స్టార్టర్. ఈ స్టార్టరు ఎన్నో ఫారెన్సు ఫార్మ్‌లలోనూ, పరిశ్రమలలోనూ బాగా పనిచేసేదిగా ఋజువైంది. ఇది భారతదేశంలో అత్యధికంగా కొంటున్నటువంటి స్టార్టరు. ఎల్ & టి టైప్ ఎమ్ కె 1 డి ఓ ఎల్ స్టార్టరు 7.5 హె. పి. గల మోటర్లదాకా సరిపడుతుంది. 15 హెచ్. పి. మోటర్లకు సరిపోయే స్టార్టర్లు కూడా దొరుకుతాయి.



SWD-002 TL

తయారు చేయువారు : లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

అథరైజ్డ్ స్టాకిస్టు:

రామక్రిష్ణయ్య ఇంజనీరింగ్ కో

న్యూ టాకీస్ ఎదురుగా, నెల్లూరు 524 001

హైదరాబాదులేఖ
(మొదటిపేజి కొరవ)

అమెరికా రహస్యాల్లో రాజశేఖరరెడ్డికి వ్యతిరేకమైనవనులు ఉన్నట్లే అయిపోతున్నట్లు ఇటీవల అమెరికా రాయబారవర్గంలో ఒకాయనకి ఎం.పి.ల కమిటీ ఇచ్చిన దానితో రాజశేఖరరెడ్డి తీవ్ర కలత చెందినట్లు చెప్పుకొస్తున్నారు. వివరాలు రాజీవ్ మాయాస్తాయివరకూ చేరుకున్నాయి. పెద్ద కారణాలు ఏమీ లేవన్నట్లు రాజీవ్ మాట అయినట్లు ప్రయోగించవచ్చునని వస్తున్న హామీలు అపార్థం

o o o

కీర్తిశేషులు వడ్డాది సుబ్బారాయుడు వైద్యవిద్యకోసం చేసిన వితరణలను వివరిస్తూ వార్తలు వస్తున్నాయి. ఆయనకు వేసిన క్రియాన్ వడ్డులుగావడం, వరుసగా వుండడం వుండడం, వీటివంటి కొన్ని విశేషాలను గుర్తించడం జరిగింది.

ఆంతే ముందురోజు రాజధానికి తిరిగివచ్చిన క్రోవ్ ఒకటో తారీఖున మీరవకాశం ఇచ్చిన తిన్నాడట. దాని ప్రకారం ముందు ప్రస్తుతి వైద్యుడిని విచారణకు చేయించుకున్నారట. కాని పరిస్థితి కలసిరాలేదు. గాంధీ అస్పత్రిలో చేర్చారు. గుండెపోటు అనుకొని పరీక్ష చేశారు. కాదని తేలింది. ఇంజెక్షన్లకోర్సు పెట్టి మళ్ళీ ఇంజక్షన్ ఇచ్చారట. అంతే గాని గుండెపోటు కావచ్చని ఇంకేదైనా కావచ్చునని పరీక్షలు జరపలేదు రాత్రంతా గడపలేదు. శేషావతారం పరిస్థితి బాగుపడలేదు. వత్తుల వుప్పందని ఆయన ఏమీ చెప్పలేకపోయారు. తెల్లారి డాక్టర్లు వచ్చేసరికి ఆపరేషన్ చేసే పరిస్థితికూడా లేకుండాపోయిందట. ఏమైనా దివి పైద్యాన్ని జనాపారి. ★

కావలి ఎన్నికలు
(6వ పేజీ కొరవ)

ఎమిమిటట్లతేడాతో ఓడిపోయారు అయితే పాల్ ధర్మేంద్ర దర్శన్ని ఏదోవిధంగా ప్రేరేపించిన రీతిలో స్థానికి పోటీచేసి గెలిపించారు

నాగవాళ్ళు ధర్మేంద్ర తాపుచేసి కన్నీరొట్టుకొంటున్నట్లు సల్లాదిస్తి తో గల్లుంది ధర్మేంద్ర మాత్రం

చలసాని పత్యనారాయణ ఆరుఓట్లతో గెల్చారు: కావూరి వలన అక్కడ కొమ్మిరి ఓట్లతో, 13 లో దాసి రెండంకే రెడ్డెట్లతో, 14 లో తిరుపతి దావర్ 8 ఓట్లతో గెల్చారు. విరందరూ యానాదిరెడ్డి వర్గీయులుకావడం విశేషం. అదీ యానాదిరెడ్డి అదృష్టం.

ఇదీ ఎంక్ష పూర్తిం. పోతే ఇక జరగాల్సింది చాలావుంది అనుకూలంగా రక్తిగట్టడంతోయేదికూడా ఇంకమీదటనే:

అందుకు రంగం సిద్ధమవుతోందికూడా: అన్నదే కొండెక్కాంపులు తయారయ్యాయి ఇవి ఇవర్థం ఎలాఎలా దారి పరిణమావంగా వుండడంచేత, మునిసిపాలిటీ ఎవరి హస్తగతమవుతుందన్నది ఐహాశక్తికరంగా. మాంచి పన్నెన్స్ సినిమా చూస్తున్నంతహుషారుగా వుంది

